

నేడు విద్యుత్ అంతరాయం

గుమ్మడిదల, జిన్నారం 11 సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కోత

గుమ్మడిదల/జిన్నారం(ప్రజాజ్యోతి)

విద్యుత్ లైన్ లు సబ్‌స్టేషన్ ల నిర్వహణ పనుల కారణంగా నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.

వివరాలు 2లో

సంగారెడ్డి మెదక్

గురువారం 12 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:13



మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా

జాతీయ విద్యా దినోత్సవం

- భారత విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు ఆజాద్

కల్హేర్, నవంబర్ 11: ప్రజాజ్యోతి

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష సేవలందించిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.విశ్వవిద్యాలయ విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారు.1953లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఏర్పాటుకు, ప్రారంభానికి నాయకత్వం వహించారు.ఐఐటీలు, సాంకేతిక విద్యాసంస్థల అభివృద్ధికి పునాది వేశారు.

వివరాలు 2లో

విద్యా రంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు

- నేటి యువతకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

విద్యా వైతాళికుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లిమౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను నిర్వహించారు.

వివరాలు 2లో

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంతో పాటు, కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని, నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుం బాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరి యాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యా రంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

మొదటిపేజీ తరువాయి




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగానివాళులర్పించారుఈ నేపథ్యంలో లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1923లో కేవలం 35 సంవత్సరాల వయసులోనే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి, విద్యా సంస్కరణలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆధునిక విద్యా విధానాలు, విద్యా ప్రణాళికల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అప్పటివరకు అమలులో ఉన్న విద్యా విధానాల్లో మార్పులు తీసుకువచ్చి, దేశ అవసరాలకు అనుగుణంగా నూతన విద్యా విధానానికి పునాదులు వేశారని వెల్లడించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని, విద్యకు ప్రాధాన్యతనిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ ఎలాంటి స్వార్థం లేకుండా దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి, భారత ప్రభుత్వంఅత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ అంతరాయం

మొదటిపేజీ తరువాయి

132/33 కేవీ సబ్‌స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుమ్మడిదల ఏడి దుర్గాప్రసాద్ తెలిపారు.గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, కనుకుంట, నల్లవల్లి, దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, సోలక్‌పల్లి, శివనగర్, గడ్డపోతారం-1, గడ్డపోతారం-2, విశాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కాలనీలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వారు తెలిపారు.విద్యుత్ వ్యవస్థలో మరమ్మతులు, నిర్వహణ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ కోతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతుల పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించనున్నట్లు వెల్లడించారు.



మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

సాహిత్యం, కళలు, సంస్కృతి అభివృద్ధికి ప్రోత్సాహం అందించారు.విద్య ద్వారా దేశంలో శాస్త్రీయ దృక్పథం, జాతీయ సమైక్యత పెంపొందించాలని ఆకాంక్షించారు.పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్య అందుబాటులో ఉండాలని కృషి చేఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మరణానంతరం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించింది.మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాలబాలికలకు సమాన విద్యావకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిస్తున్నారు. మౌలానా యం. ఏ. లతీఫ్. డ్రా. అంజాద్. తదితరులు పాలొగొన్నారు

మెదక్ పట్టణంలో స్వర్గీయ అబ్దుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

స్వాతంత్ర సంగ్రామంలో పోరాడిన వ్యక్తి, సంఘసంస్కర్త, ఉన్నత విద్యావేత్త, స్వతంత్రానంతరం మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి విద్యా వ్యవస్థలో కీలక నిర్ణయం తీసుకున్నా మహా గొప్ప నేత " స్వర్గీయ అబ్దుల్ కలాం ఆజాద్ గారి138 జయంతిని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని అబుల్ కలాం ఆజాద్ గారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాలువ రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల. గంగాధర్ , మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి మనసూర్, అవారి రాజశేఖర్ , కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అహర్, అనూష , పట్టణ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఫాసిల్ , పట్టణ ఎస్సీసెల్ చైర్మన్ చిన్నారుల ప్రవీణ్ , జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ రామస్వామి , మాజిక్ ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఓమర్ , పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వరూప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాడి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, దేవి సింగ్ నాయక్ , ముజామిల్ , భూపతియాదవ్,పోచందర్ , సలీం, బాలరాజు యాదవ్ , మాజీ కౌన్సిలర్ లలు , మహమ్మద్ సమీయుద్దీన్ , నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో గ్రామసభలు

కౌడిపల్లి నవంబర్ 11 ప్రజా జ్యోతి:

పంటల మార్పిడి, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన శేరి థాండ గ్రామపంచాయతీ మరియు ధర్మసాగర్ గేట్ తండాలో ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో గ్రామసభలు నిర్వహించి రైతులకు వాతావరణ పరిస్థితులు, రానున్న వర్షాకాలం, భూగర్భ జలమట్టం తగ్గుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ పుణ్యవతి మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలమట్టం పరిస్థితులను వివరించి, రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న వంటి పంటలు, పెసర, మినుము, అలసంద వంటి పప్పుధాన్య పంటలు, పొద్దుతిరుగుడు మరియు వేరుశనగ వంటి నూనెగింజల పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే అనుకూలమైన భూములు, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, రైతులు ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయాన్ని పొందే అవకాశాలను పరిశీలించాలని వివరించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రుతుపవనాల రాక, వర్షాల పరిస్థితులు, విత్తనాలు వేసేందుకు అనువైన సమయం గురించి వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి మహేశ్వరి మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి ఆకుకూరలు, బెండ, గోరుచిక్కుడు వంటి కూరగాయలను సాగు చేయాలని, డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులు టమాటా, మిరప, బీరకాయ, కాకరకాయ, సొరకాయ వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.డ్రిప్ ఇరిగేషన్ పథకం



ద్వారా రైతులకు అందించే రాయితీలను వివరించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న మరియు సన్నకారు రైతులకు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విబిజి రామ్ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు చేపట్టే పనులను వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు, గ్రామ స్థాయిలో కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలని సూచించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మించుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. నీటి సంరక్షణకు ప్రతి రైతు, గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. మిషన్ భగీరథ ఏ ఈ



మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటి కనెక్షన్ వద్ద ఆన్--ఆఫ్ ట్యాప్ వాల్వ్‌ను ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించి ట్యాప్‌ను వెంటనే మూసివేయడం ద్వారా నీటి వృథాను నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తహసీల్దార్ కృష్ణ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏ డి ఏ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి స్వప్న, ఏ ఈ ఓ నరేందర్, ఉద్యానవన శాఖ అధికారి మహేశ్వరి, తహసీల్దార్ కృష్ణ, ఏం పి డి ఓ శ్రీనివాస్, ఎంపీఓ, ఏ పి ఓ, మిషన్ భగీరథ ఏ ఈ, ఏ ఈ ఆర్ డబ్లు ఏ, గ్రామ సర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు.

మండలం లోని 59 ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం ప్రారంభం

కౌడిపల్లి నవంబర్ 11 ప్రజా జ్యోతి:

బుధవారం నుండి మండలం లోని 59 ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం విద్యార్థుల కు అల్పాహారం (ఇడ్లీ,పూరి,దోష, ఉప్మా బోండా) లాంటివి ప్రభుత్వం ప్రతి రోజూ ఒకటి అక్షయ పాత్ర సహకారంతో అందించడం జరుగుతుందని మండల ఏం ఈ ఓ బాలరాజు అన్నారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 8. 30 వరకు ఈ అల్పాహారం విద్యార్థులకు జరుగుతుంది. అందులో భాగంగానే ఈరోజు మండలం లోని ప్రతి పాఠశాల లో ప్రారంభమైనది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం తో పాటు విద్యారుల హాజరు శాతం పెంపొందించడం అన్నారు.



పకడ్బందీగా రీ సర్వే - మెదక్ ఆర్డీవో రమాదేవి

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

పకడ్బందీగా రీ సర్వే నిర్వహించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సర్వే అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మండలం కోమటూరు గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే ను ఆర్డీవో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.రీ సర్వేలో భాగంగా సరిహద్దులు , భూ వివాదాలు లేకుండా నిర్వహించి ,రీ సర్వే జరుగుతున్నపుడు రైతులకు సమాచారం తప్పకుండా ఉండాలని అధికారులు ఆమె సూచించారు.





ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార విందును ప్రారంభించిన....

- గ్రామ సర్వంచులు, ప్రధానోపాధ్యాయులు.....

కొల్చారం, నవంబర్ 11(ప్రజా జ్యోతి)

ప్రభుత్వం చేపట్టిన పథకాలలోప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే నేపథ్యంలో ఉదయం పాఠశాలలకు రాగానే విద్యార్థులకు అల్పాహార విందు ఏర్పాటు చేయాలని ధోరణితో గుర్తించి దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అత్యవసరమని గుర్తించి







అల్పాహారం విద్యార్థులకు అందించాలని ప్రభుత్వ పాఠశాల యాజమాన్యానికి బాధ్యత అప్పగించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామ దుబ్బ గళ్ళ స్వామి, నాయిని జలాల్పూర్ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ ఆధ్వర్యంలో ఈ అల్పాహార విందునుఉపాధ్యాయుల,విద్యార్థుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామేశ్వర ప్రసాద్, ప్రవీణ్ ,సిద్దయ్య, ఉపాధ్యాయులు యశోద ఉపసర్పంచులు సిద్ధిరాములు, వెంకట నరసింహులు, మండల నాయకులు గంపల లక్ష్మయ్య, కురుమ యాదగిరి, కొంగోడు అంగన్వాడి టీచర్ మంజుల, పంచాయతీ కార్యదర్శులు నగేష్, మౌనిక, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ,వార్డు మెంబర్లు దగ్గు దుర్గయ్య, రమేష్, నాయకులు గొల్ల పాండరి , సాలె ఏగొండ, ప్రభుదాస్ తదితరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై దిశానిర్దేశం

పదో తరగతి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన ఎక్స్‌పర్ట్ టాక్





వెల్దుర్తి (ప్రజాజ్యోతి) నవంబర్ 11:

పదో తరగతి పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని, అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో విద్యార్థులకు ప్రత్యేక ఎక్స్‌పర్ట్ టాక్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ డైట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విలువైన మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, పరీక్షలు అంటే భయపడటం కాదు, వాటిని ఒక అవకాశంగా భావించి ఇష్టంతో చదవాలని సూచించారు. కేవలం చివరి నిమిషంలో చదవడం కాకుండా, ప్రతిరోజూ నిర్దిష్ట సమయాన్ని కేటాయించి ప్రణాళికాబద్ధంగా అధ్యయనం చేయాలని తెలిపారు. సమయపాలన, నిరంతర సాధన, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయపథంలో నడిపిస్తాయని పేర్కొన్నారు.పరీక్షల సమయంలో ఆందోళనకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన మనస్సుతో సమాధానాలు రాయాలని, తెలిసిన అంశాలను స్పష్టంగా, క్రమపద్ధతిలో ప్రజెంట్ చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తనపై తాను నమ్మకం పెంచుకుని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన నిపుణుల సూచనలు విద్యార్థులకు దిశానిర్దేశం చేయడంతో పాటు చదువుపై మరింత ఆసక్తిని పెంచుతాయని అన్నారు. పదో తరగతిలో నూరుశాతం ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించి, విజయంపై నమ్మకాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్హేర్: 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ

- అత్యవసర వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించొద్దు

-- ప్రోగ్రామ్ మేనేజర్ సమ్రాట్ భయ్య

కల్హేర్, నవంబర్ 11: ప్రజాజ్యోతి

కల్హేర్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ప్రోగ్రామ్ మేనేజర్ సమ్రాట్ భయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని అత్యవసర వైద్య పరికరాలు, ప్రథమ చికిత్స మందులు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర సమ యాల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీలో ఈఎంఈలు నరేష్, హుస్సేన్, ఈఎంటీలు నారాయణ, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.....

- గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి...

కొల్చారం,నవంబర్ 11(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలం చిన్న గణపురం గ్రామంలో గురువారం సింధు హాస్పిటల్ నుండి ప్రత్యేక డాక్టర్ చిన్న ఘనపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నడుస్తుందని, ఎవరైనా అనారోగ్యాంగ ఉంటే వారు తప్పకుండా హాజరై ఉచిత వైద్యాన్ని ఉపయోగించుకొని సింధు హాస్పిటల్ నుంచి వచ్చే డాక్టర్లకు గ్రామ ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.





ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన నాయకులు

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట మధిర గ్రామం సదాశివ నగర్ లో ఐదుగురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగంపేట గ్రామ ఉపసర్పంచ్ చిట్కుల సురేష్, యువ నాయకులు మాజీ సర్పంచ్ ఆరిగె విజయ్ కుమార్, రంగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఉశికే రాజు, వార్డ్ మెంబర్ పోలంపల్లి చిన్న నర్సింలు,నాయకులు ఉష్కే మల్లేశం, పాడెపు వెంకటేశం,సుధాకర్ లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రతి పేదవాడికి సొంతింటి భరోసా..''ఆవుల''

ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఇంట పండుగ



వెల్దుర్తి, ప్రజాజ్యోతి నవంబర్ 11:

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా లబ్ధిదారుల నూతన గృహప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రాజు రెడ్డి మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరడం ఆనందాన్ని కలిగించిందన్నారు. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషం



వెల్లివిరిసిందని,పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంధ్యారామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తలారి మల్లేష్, తలారి హనుమేష్, నరసింహారెడ్డి,ఆవుసుల మల్లేష్, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కుచట్టం కీలకం

- డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోప్రభుత్వ పరిపాలనలో పార దర్శకతను పెంపొందించడానికి మరియు పౌరుల దరఖాస్తులను చట్టబద్ధంగా పరిష్కరించడానికి ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఇన్‌స్టిట్యూట్ సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్ ,2005) జిల్లా స్థాయిలో(పి ఐ ఓ),(ఏ పి ఐ ఓ లుప్రత్యేక శిక్షణలను నిర్వహిస్తోందని డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు ఈ సందర్భంగా డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూచట్టం ప్రకారం 30 రోజుల్లో సమాచారం అందించాలని,పారదర్శకత,జవాబుదారీతనం పెంచడానికి చట్టం కీలకమని , పౌరులకు చట్టం విధానాలు, దరఖాస్తు ప్రక్రియ, సమాచారం పొందే హక్కులు గురించి వివరంగా తెలియజేశారు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో శంకర్ .సెషన్‌లో పౌర సమాచార అధికారులు (పి ఐ ఓ), సహాయ పి ఐ ఓ లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





సింధు హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్.. వెంకట్ గౌడ్

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

కొల్చారం మండలంలో నీ అప్పాజీపల్లి లొ పాలకవర్గం తరపున హైదరాబాద్ సింధు హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్యాచిబిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆరోగ్యపరంగా ఏవైనా పెద్ద సమస్యలు ఉన్నట్లయితే వారికి ఉచితంగా హైదరాబాద్ సింధు హాస్పిటల్ లో వైద్య సేవలు అందించబడతాయని అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ,ఉపసర్పంచ్ ,చలం నర్సింలు, వార్డు సభ్యులు, సదాల నర్సిములు, కదూరి సుశీల, రామాంజం, సావిత్రి, కన్నీబోయిన శేకులు, చింతల సురేందర్ సెక్రటరీ, సంతోషిని, పీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది





ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి - రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత.. తొందర పాటుతో తప్పులకు తావివ్వకూడదు

- మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు

- రీసర్వేలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు.

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలోపకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు.

రీసర్వే ఫలితాలు క్షేత్ర

స్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు.రీసర్వే ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలిభూముల రీసర్వేకు సంబంధించిరూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు.నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో,చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

మండలాల వారీగా సర్వే బృందాల ఏర్పాటు



ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.

రీసర్వేలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరి

రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు.సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



అసైన్డ్ భూముల పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు.పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు.సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ లు,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

కల్హేర్‌లో అయ్యప్ప స్వామి సన్నిధానం ఏర్పాటు

మాలధారణ చేసిన ఏడుగురు భక్తుల ఆధ్వర్యంలో

నిత్య పూజలు, అభిషేకాలు

కల్హేర్, నవంబర్ 11, ప్రజాజ్యోతి:



మండల కేంద్రమైన కల్హేర్ గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం వద్ద అయ్యప్ప స్వామి భక్తులు ప్రత్యేకంగా అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని ఏర్పాటు చేశారు. సంగప్ప, రవీందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, కార్తీక్, రమేష్ తదితర ఏడుగురు అయ్యప్ప భక్తులు మాలధారణ చేసి స్వామివారి దీక్షను చేపట్టారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, సాయంత్రం 7 గంటలకు పవిత్ర జలాలతో స్నానమాచరించి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, నిత్య అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో మండల నియమాలు పాటిస్తూ స్వామివారి సేవలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అయ్యప్ప! అంటూ స్వామివారి నామస్మరణ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ సేవలు చిరస్మరణీయం

టేక్మాల్‌లో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.

టేక్మాల్, నవంబర్ 11: ప్రజా జ్యోతి :

స్వతంత్ర భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యంఏ సలీం అన్నారు. బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో యంఏ సలీం ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులతో కలసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆజాద్, దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడంతో పాటు బాలికల విద్యకు ఆయన అధిక ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతాయని విశ్వసించిన మహనీయుడు ఆజాద్ అని పేర్కొన్నారు.అనంతరం బీఆర్ఎస్



నాయకులు యంఏ సలీం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, విద్యా రంగ విస్తరణలోనూ ఆజాద్ వహించిన పాత్ర నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్ల అడివప్ప, కమ్మరి సిద్ధయ్య, చింతా రవి, నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటి భాస్కర్, సురేష్, కిషన్, షాకీర్, వసీం, ఇర్షద్, దస్తగిర్, వెంకటేష్, సయ్యద్ రెహ్మాన్, రహ్మత్ పటేల్, కతీబ్, గౌస్, జహీర్ నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులు ఈ నెల 16న రావాలి

- జిల్లాపోలీస్ కార్యాలయంలో వివరాల నమోదు

- జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కొనుగోలు చేసి బాధితులుగా ఉన్నవారు ఈ నెల 16వ తేదీన మెదక్ జిల్లాపోలీస్ కార్యాలయానికి రావాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. అగ్రిగోల్డ్ బాండ్ బాధితుల వివరాల సేకరణలోభాగంగా సీఐడీ అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చివివరాలు సేకరించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కలిగి ఉండి, బాధితులుగా ఉన్నవారు నిర్ణీత తేదీన కార్యాలయానికి హాజరై తమ వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని ఎస్పీ తెలిపారు. బాధితులు తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్ బాండ్లు, రసీదులు, ఇతర సంబంధిత ఆధారాలు,గుర్తింపు కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు.



మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

- రూ.20 వేల జరిమానా విధించిన జిల్లా పోక్సో కోర్టు - నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని నమ్మించి, ఆమెపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి జిల్లా పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.కేసు వివరాల ప్రకారం.. చదువును మధ్యలోనే నిలిపివేసి ఇంటి వద్ద ఉంటున్న మైనర్ బాలికకు ఆమె తల్లి కామారెడ్డి జిల్లాకు చెందిన మామిడ్ల సంజీవ్ అనే వ్యక్తితో వివాహం చేయాలని భావించింది. ఈ క్రమంలో ఇరువురి ఫొటోలు, ఫోన్ నంబర్లు పరస్పరం మార్చుకున్నారు. అప్పటి నుంచి బాలిక, సంజీవ్ ఫోన్‌లో మాట్లాడుకునేవారు. ఈ క్రమంలో సంజీవ్ తనను ప్రేమిస్తున్నానని చెప్పగా బాలిక అంగీకరించింది. అయితే బాలిక వయస్సు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం వివాహం చేయడం సరికాదని ఆమె తల్లి నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో 11.05.2021న ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలిక, 12.05.2021న కామారెడ్డిలోని తన స్నేహితురాలి ఇంటికి చేరుకుని రెండు, మూడు రోజులు అక్కడే ఉంది. అనంతరం సంజీవ్‌కు ఫోన్ చేయగా, అతను బాలికను బస్టాండ్ వద్దకు రప్పించుకుని తన ఇంటికి తీసుకెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వివాహం చేసుకుంటానని నమ్మించి, బలవంతంగా బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. రెండు రోజుల పాటు బాలికను తన వద్దే ఉంచుకున్నాడు.ఇదిలా ఉండగా, బాలిక కనిపించడం లేదని ఆమె తల్లి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలుసుకున్న నిందితుడు, బాలికను బస్సు ఎక్కించి ఇంటికి పంపించాడు. ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన విషయాన్ని తల్లికి వివరించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి మనోహరాబాద్ ఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన తూప్రాన్ డీఎస్పీ కిరణ్



కుమార్ సమగ్ర దర్యాప్తు చేపట్టి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసు విచారణలో మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సహకరించారు.నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాధారాలను సమర్పించడంలో కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

కొలన్ హనుమంత్ రెడ్డిని కలిసిన నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్-శ్రీనివాసరావు

నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ నియోజకవర్గం నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితు లైన పట్లోరి శ్రీనివాస్ రావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి పట్లోరి నర్సింహ రావు కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలుతెలియజేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సగోళ్ళ మహేందర్ పాల్గొన్నారు.



పంట మార్పిడిపై దృష్టి సారించండి: తాసిల్దార్ తులసి రామ్.

- బర్దిపూర్ లో ఎల్ నినో పై రైతులకు అవగాహన కార్యక్రమం.

టేక్మాల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి)



టేక్మాల్ మండలంలోని బర్దిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సాయిబాబా అధ్యక్షతన 'ఎల్ నినో' ప్రభావం యాసంగి సాగు యాజమాన్యంపై రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేక్మాల్ తహసీల్దార్ తులసీరామ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి తాసిల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడం, భూగర్భ జల మట్టాలు పడిపోవడం మరియు సాగునీటి లభ్యత కొరవడటం వంటి పరిస్థితులు నెలకొన్నాయని తహసీల్దార్ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు యాసంగి పంటల సాగు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని పంట మార్పిడి పద్ధతులను పాటించాలని ఆయన కోరారు. నీటి సంరక్షణ చర్యలకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏపీఓ పౌలు, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈఓ మహేష్, ఉపసర్పంచ్ శంకరయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగమేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరత్నం, జీపీఓ శేఖర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, నాగమణి, వీరమణి, గ్రామ ప్రజలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో స్వగ్రామ అభివృద్ధికి సేవలు.. గుద్దేటి ఆంజనేయులుకు గ్రామస్తుల ప్రశంసలు

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 11:



తెలంగాణ వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కు చెందిన గుద్దేటి ఆంజనేయులు చిన్నగొట్టిముక్కల గ్రామానికి చెందిన వ్యక్తిగా తన స్వగ్రామంపై ఉన్న మమకారంతో సొంత ఖర్చులతో గ్రామానికి సేవ చేయడం అభినందనీయమని గ్రామ స్తులు ప్రశంసిస్తున్నారు. స్వగ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ




వంతు బాధ్యతగా భాగ స్వాములు కావాలనే ఆలోచనతో గుద్దేటి ఆంజనేయులు ముందుకు వచ్చి, ఎలాంటి ఇతరుల సహాయం ఆశించకుండా తన సొంత నిధులతో గ్రామం కోసం సేవా కార్యక్రమం చేపట్టడం విశేషం. వృత్తిరీత్యా వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు పొందిన ఆయన,తన వృత్తి నైపుణ్యంతో పాటు సామాజిక బాధ్యతను కూడా చాటుకున్నారు.సొంత ఊరికి ఏదైనా మంచి చేయాలనే సంకల్పంతో ముందుకు రావడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొంటున్నారు. గ్రామ అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా ఖర్చు పెట్టి సేవ చేయడం అభినందనీయమని, ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.చిన్న గొట్టిముక్కల గ్రామం సూచిక బోర్డులకు రంగులు వేశారు,అలాగే ప్రయాణ ప్రాంగణానికి రంగులు వేసి,పరిసరాలు శుభ్రం చేయించారు,

కడిలాబాయి తండా సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా లోపాలు..?

- ఇసుకకు బదులు క్రషర్ డస్ట్ వాడకం..!

- రూ.70 లక్షల నిధులు నీళ్లపాలు చేస్తున్న కాంట్రాక్టర్.?

- ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్థానికుల డిమాండ్..!



టేక్మాల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కడిలాబాయి తండాలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులపై తీవ్ర నాణ్యతా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో రూ. 70 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో చేపట్టిన 700 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ కనీస నిబంధనలు పాటించకుండా ప్రజాధనాన్ని నీళ్లపాలు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.



ఇసుకకు బదులు డస్ట్ వాడకం.!

రోడ్డు నిర్మాణానికి వినియోగించే కాంక్రీట్ మిశ్రమంలో నాణ్యమైన ఇసుకను వాడాల్సి ఉండగా, కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో క్రషర్ డస్ట్‌ను వినియోగిస్తున్నారని తండావాసులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం యం-30 గ్రేడ్ కాంక్రీట్‌తో నిర్మించాల్సిన ఈ రోడ్డుకు ఎలాంటి నాణ్యతా పరీక్షలు (క్యూబ్ టెస్టులు) నిర్వ హించకుండానే తూతూ.మంత్రంగా పనులు పూర్తి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించాలి.!

లక్షలాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఈ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే రోడ్డు కొద్దిరోజులకే దెబ్బతినే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు అవగాహన కార్యక్రమం....

- పంటల మార్పిడి, నీటి సంరక్షణపై రైతులకు అధికారుల సూచనలు....

కొల్చారం, నవంబర్11(ప్రజా జ్యోతి)

ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కొల్చారం మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ, వాసురం తండాలో మంగళవారం గ్రామసభలు నిర్వహించి రైతులకు పంటల మార్పిడి, నీటి సంరక్షణ, వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్వేత కుమారి మాట్లాడుతూ భూగర్భ జలమట్టం తగ్గుతున్న నేపథ్యంలో నీటి లభ్యతను బట్టి తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, అలసంద, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అనుకూలమైన భూముల్లో ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కూరగాయల సాగు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా మాట్లాడుతూ.. మాట్లాడుతూ వి జి బి రామ్ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు



చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, గ్రామస్థాయిలో సోక్‌పిట్స్, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ ప్రతి ఇంటి నీటి కనెక్షన్‌కు ఆన్--ఆఫ్ వాల్వ్ ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించాలని, వృథాను అరికట్టాలని కోరారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



ఎం పి ఓ, ఏపీఓ, మిషన్ భగీరథ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు లక్ష్మి, వినోద్ నాయక్ ఉపసర్పంచులు రమావత్ సంతోష సుధాకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి, నీటి పొదుపు పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.

చిన్న ఘనపూర్ పాఠశాలలో ఘనంగా బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం.....

- విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం....

కొల్చారం, నవంబర్11(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యురాలు సుమలత, పాఠశాల ఏఏపీసీ (ఏ ఏ పి సీ) చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అల్పాహారం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించడం వల్ల వారు ఉత్సాహంగా చదువుపై దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడంతో పాటు చదువులో మెరుగైన



ఫలితాలు సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం



చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీల సంక్షేమ దినోత్సవం

జహీరాబాద్, నవంబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)

కోహీర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ పాఠశాలతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనారిటీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోహీర్ మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ జడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వతంత్ర భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారికి ముఖ్యఅతిథి, ఉపాధ్యా యులు విద్యార్థులు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనికుడు మరియు మహోన్నత నాయకుడని కొని యాడారు. భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం మౌలానా ఆజాద్ గారు ఎన్నో త్యాగాలు చేశారని, బ్రిటిష్ పాలనను తీవ్రంగా వ్యతిరే కిస్తూ తన శక్తివంతమైన రచనలు, ప్రసంగాల ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం



కోసం పోరాడుతూ పలుమార్లు జైలు శిక్షను కూడా అనుభవించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో, శాస్త్ర సాంకేతిక విద్యను ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆధునిక భారత దేశంలో ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు, విద్యారంగ అభివృద్ధికి ఆయన దూరదృష్టి పునాదిగా నిలిచిందని వివరించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి జన్మహక్కు అని,



విద్య లేనిదే జాతీయ అభివృద్ధి సాధ్యం కాదని మౌలానా ఆజాద్ గారు బలంగా విశ్వసించా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్, ఉపాధ్యా యులు రాంచందర్, భీంవంశీ, వెంకటేష్ గౌడ్, అశ్విని,మైకాల శ్రీనివాస్, షేక్ ఆరిఫ్, బద్రుద్దీన్, ఆనంద్, చంద్రశేఖర్, లలిత, విజయలక్ష్మి, ఆనంద్, భార్గవి, హిందీ కవిత, సమీనా తదితరులు పాల్గొని మౌలానా ఆజాద్ గారి దేశానికి చేసిన సేవలను, విద్యారంగానికి అందించిన అమూల్యమైన కృషిని స్మరించుకున్నారు.

జహీరాబాద్ లో మున్సిపల్ కార్మికుల "మే నెల " పెండింగ్ వేతనం ఇవ్వాలి

- వేతనం రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలి- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా





జహీరాబాద్, నవంబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)

మున్సిపల్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మే నెల వేతనం వెంటనే ఇవ్వాలని, వేతనాలు రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. మహిపాల్ మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ కు మే నెల వేతనం ఇప్పటి వరకు రాక పోవడం, ఇప్పటివరకు అనేక సార్లు అధికారు లకు విన్నవించినా పట్టించుకోక పోవడం సరైనది కాదని తక్షణమే వేతనాలు చెల్లించా లని, వేతనాలు రాకపోవ డానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో నిధులు లేవని ఎస్ టి ఓ ద్వారా వేసిన చెక్ ఇప్పటి వరకూ క్లియర్ కాకపోవడంతో ఆ చెక్ క్యాన్సల్ చేసి మున్సిపల్ నుండే ఇస్తామని అధికారులు చాలా సార్లు చెప్పినా ఇప్పటి వరకూ అలా చేయకపోవడంతో వేతనం రావడం లేదు, ఇందుకు మున్సిపల్ అకౌంటెంట్ కారణమని అకౌంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సిఐటియు) నాయకులు యశోదమ్మ, మోహన్, సిద్దమ్మ, కాంతమ్మ, పాండు, తుకారాం, చంటి, అంబదాస్ తదితరులున్నారు.

ఇంటికో మనిషి.. ఊరికో బండి.. నల్లగొండకు రండి!

ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..

నవంబర్ 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు ప్రతి రైతు తరలిరావాలి..

తేర్వాల్ గ్రామంలో గోడపత్రిక విడుదల..

తేర్వాల్ నుంచి కొండాపూర్ వరకు బైక్ ర్యాలీ

కొండాపూర్, ప్రజా జ్యోతి:

ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, నవంబర్ 15న నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కొండాపూర్ మండలంలోని ప్రతి రైతు తరలిరావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండల పరిధిలోని తేర్వాల్ గ్రామంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభల గోడపత్రికను విడుదల చేసి, తేర్వాల్ నుంచి కొండాపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ నవంబర్ 15న నల్లగొండలో జరిగే జాతీయ మహాసభల బహిరంగ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రైతులు, రైతు ప్రతినిధులు నల్లగొండకు రానున్నారని తెలిపారు. సుమారు 1000 మంది ప్రతినిధులతో నాలుగు రోజులపాటు జరిగే జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగం సంక్షోభం, రైతుల భవిష్యత్తుపై విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో రైతాంగానికి అండగా నిలుస్తూ ఏఐకేఎస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందించాలని, ప్రతి రైతుకు నెలకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయని రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. పరిశ్రమలు, ఇతర అభివృద్ధి పనుల పేరుతో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం కల్పించాలని తెలిపారు. భూమికి భూమి, ఇంటికి ఇల్లు, చెట్టుకు చెట్టు అనే



న్యాయమైన పరిహార సూత్రాలను అమలు చేయాలని స్పష్టం చేశారు. రైతుల సమ్మతి, చట్టబద్ధమైన ప్రక్రియను పక్కనపెట్టి బలవంతంగా భూములు లాక్కుంటే తెలంగాణ రైతు సంఘం రైతుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉద్యమాలు కొనసాగిస్తామని రాజయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు బాబురావు, గ్రామ అధ్యక్షులు వెంకటేష్, మధుకర్, రాజు, సుధాకర్, శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కార్యరూపం.. నేరడిగుంట ఎక్స్‌రోడ్డుకు వెలుగులు!

సొంత నిధులతో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్..

మార్కెట్ అభివృద్ధికి ముందడుగు

అందోల్, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా, వాటిని ఆచరణలో చూపినప్పుడే ప్రజల్లో నాయకత్వంపై నమ్మకం పెరుగుతుంది. ఈ దిశగా నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ మరో ముందడుగు వేశారు. గ్రామంలోని ఎక్స్‌రోడ్డు వద్ద నెలకొన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, అక్కడి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. నేరడిగుంట ఎక్స్‌రోడ్డు ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ సదుపాయం లేకపోవడంతో దుకాణదారులు, వ్యాపారులు, స్థానికులు చాలాకాలంగా విద్యుత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడం మార్కెట్ విస్తరణకు, వ్యాపార కార్యకలాపాలకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ఎన్నికల సమయంలో గుర్తించిన సర్పంచ్, పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో బుధవారం తన సొంత నిధులతో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దీంతో ఎక్స్‌రోడ్డు మార్కెట్‌లో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడమే కాకుండా, భవిష్యత్తులో వ్యాపార కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడనుంది.

హామీలకు చేతల్లోనే సమాధానం..

గ్రామాభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాల నిర్మాణమే కాదని, ప్రజల రోజువారీ సమస్యలను గుర్తించి పరిష్కరించడం కూడా అంతే ముఖ్యమని ఈ చర్య స్పష్టం చేస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని గుర్తుంచుకొని, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో పనులు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రజల నమ్మకానికి సంబంధించినదని, ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చడమే తన బాధ్యతని పేర్కొన్నారు.



గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొదండ ఈశ్వర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మా గ్రామ భూమిపై ఇతరుల పెత్తనం ఎందుకు..?

– మునిదేవునిపల్లి రైతుల నిలదీత!

– 92 సర్వే నంబర్ భూమిపై మండల నాయకులకు ఏం హక్కు..

– రైతులకు, గ్రామ పెద్దలకు సమాచారం లేకుండానే ప్రైవేటు సర్వే ఎలా చేస్తారు?

– దళిత సర్పంచ్ అయినందుకే రెడ్డిల పెత్తనమా..?

– అంటూ సర్పంచ్ డప్పు కృష్ణ ఆవేదన..

కొండాపూర్, ప్రజా జ్యోతి:

కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన 92 సర్వే నంబర్ భూమిపై ప్రస్తుతం వివాదం నెలకొంది. గ్రామానికి సంబంధించిన భూమిపై మండల స్థాయి నాయకులు, ఇతర వ్యక్తులు పెత్తనం చెలాయించడంపై గ్రామ పెద్దలు, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ భూమిపై గ్రామానికి సంబంధం లేని ఇతర నాయకులకు ఏం హక్కు ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి చెందిన రైతులు, దళితుల హక్కులకు సంబంధించిన భూమి విషయంలో గ్రామస్తుల అభిప్రాయాలు, హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని నిలదీస్తున్నారు. 92 సర్వే నంబర్ భూమికి సంబంధించి సర్వే నిర్వహించే సమయంలో కనీసం సంబంధిత రైతులకు సమాచారం ఇవ్వకుండా, పక్కనే ఉన్న పట్టా భూముల రైతులకు కూడా తెలియజేయకుండా సర్వే చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ సర్పంచ్‌కు, గ్రామ పెద్దలకు, గ్రామపంచాయతీకి సమాచారం ఇవ్వకుండా బయటి వ్యక్తులు వచ్చి సర్వే చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వమే నిజంగా భూముల సర్వే నిర్వహించాలని భావిస్తే సంబంధిత పట్టాదారులకు ముందస్తు సమాచారం ఇచ్చి, గ్రామ పెద్దలు, సర్పంచ్ సమక్షంలో పారదర్శకంగా సర్వే నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దళిత సర్పంచ్ అయినందుకే రెడ్డిల పెత్తనమా..?



గ్రామ సర్పంచ్ డప్పు కృష్ణ ఈ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సంబంధించిన భూముల విషయంలో గ్రామ సర్పంచ్‌గా తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఇతరులు పెత్తనం చెలాయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తాను దళితుడిని, దళిత సర్పంచ్‌ను అయినందుకే తనను పక్కనపెట్టి ఇతరులు గ్రామ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారా? రెడ్డిల పెత్తనం గ్రామంపై ఎందుకు? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న గ్రామ సర్పంచ్‌కు కనీస గౌరవం, సమాచారం ఇవ్వకుండా గ్రామానికి సంబంధించిన భూములపై నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజాప్రతినిధికి తెలియకుండా సర్వే నిర్వహించడం వెనుక ఉన్న కారణాలను అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి కేటాయించిన సుమారు 20 ఎకరాల భూమికి సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ భూమిలో ఎంతమంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయి? ఎవరి పేరుమీద ఎంత భూమి నమోదైంది? ఎంతమంది రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా డబ్బులు జమయ్యాయి? అనే వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ భూముల విషయంలో గ్రామస్తులకే ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు, పట్టాదారులకు సమాచారం ఇవ్వకుండా సర్వేలు నిర్వహించడంపై అధికారులు వివరణ ఇవ్వాలని, 92 సర్వే నంబర్ భూమికి సంబంధించిన హక్కులు, రికార్డులు, కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను గ్రామ ప్రజల ముందు ఉంచాలని గ్రామ పెద్దలు, రైతులు, సర్పంచ్ డప్పు కృష్ణ కోరుతున్నారు. గ్రామానికి సంబంధించిన భూములపై గ్రామస్తుల అభిప్రాయాలను గౌరవించకుండా ఇతరులు పెత్తనం చెలాయించడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేస్తున్నారు.

5జీ, డ్రోన్ సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు బాటలు

- గీతంలో మూడు రోజుల జాతీయ స్థాయి కార్యశాల.. నిపుణులతో విద్యార్థులకు శిక్షణ

పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)

భవిష్యత్ సాంకేతిక రంగాల్లో కీలకంగా మారనున్న 5జీ కమ్యూనికేషన్, డ్రోన్ టెక్నాలజీలపై పట్టు సాధించడం ద్వారా పరిశోధన, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని నిపుణులు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం సిద్ధాంతానికే పరిమితం చేయకుండా ఆచరణలోనూ నేర్చుకోవాలని సూచించారు. అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులకు అధునాతన సాంకేతికతలపై అవగాహన కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల హైబ్రిడ్ కార్యశాలను నిర్వహించింది. స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌కు చెందిన సీఎస్‌డఎస్ఈ, ఏఐడీఎస్ విభాగాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఈ కార్యశాలలో 5జీ ఆర్కిటెక్చర్, డ్రోన్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ టెక్నాలజీలు, కృత్రిమ మేధస్సు ఆధారిత వస్తు గుర్తింపు, అటానమస్ నావిగేషన్, మిషన్ ప్లానింగ్ తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. హ్యాండ్స్ ఆన్ ప్రదర్శనల ద్వారా ఆచరణాత్మక శిక్షణ అందించారు. స్మార్ట్ వ్యవసాయం, స్మార్ట్ నగరాలు, విపత్తుల నిర్వహణలో డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని వివరించారు. ఐఐటీడీఎం కర్నూలు, ఐఐటీ ఖరగ్‌పూర్, ఐఐటీఆర్ఏఎం అహ్మదాబాద్, ఐఐఎస్సీ ఆర్ట్‌పార్క్ బెంగళూరు, పీఈసీ చండీగఢ్ తదితర సంస్థలకు చెందిన ప్రముఖ నిపుణులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. గీతం విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు ఉత్సాహంగా పాల్గొని సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పరుచుకున్నారు.



హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేద్దాం

- అఖిల సాధు పరిషత్ తెలంగాణ

రాష్ట్ర అధ్యక్షులుగా

శ్రీ సోమేశ్వర శివ శంకర స్వామి ఎన్నిక

జహీరాబాద్, నవంబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)

అఖిల సాధు పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ సోమేశ్వర శివ శంకర స్వామి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా జహీరాబాద్ లోని రాజా ప్యాలెస్‌లో రాజా ప్యాలెస్ అధినేత కాంట్రాక్టర్ రాజు పటేల్ మరియు వివిధ ఆశ్రమాలకు చెందిన పీఠాధి పతులు, సాధువుల సమక్షంలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఆశ్రమాల పీఠాధి పతులు హిందూ ధర్మ పరిరక్షణ, సనాతన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి, యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించడం, సాధు సంతుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రసంగించారు. హిందూ ధర్మంలోని ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించడంతో పాటు, ధార్మిక సంప్రదాయాల పరిరక్షణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పీఠాధిపతులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం బర్దిపూర్ ఆశ్రమ పిఠాధిపతి అవదూత గిరి మహారాజ్, దాసిరి ఆశ్రమం పిఠాధి పతితో పాటు వివిధ ఆశ్రమాల పీఠాధి పతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



తొలి దశలో గుర్తిస్తే క్యాన్సర్ కు మెరుగైన చికిత్స

- మహిళలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయొద్దు..

40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలి

అనంతారంలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరం ప్రారంభం



పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

మహిళల్లో ప్రాణాంతకంగా మారుతున్న రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన వైద్య చికిత్సతో వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని వైద్యులు సూచించారు. మహిళలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళ రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు.గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొమ్ము శీను ప్రారంభించారు. యూసి బెస్ట్ ఫౌండేషన్, ఏఐజీ హాస్పిటల్, తెలంగాణ ప్రభుత్వం, గ్రాన్యూల్స్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక



వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడం ద్వారా వ్యాధి తీవ్రత పెరగకముందే తగిన చికిత్స పొందవచ్చన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలందరూ ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మహిళలు చిన్నపాటి ఆరోగ్య సమస్యలను సైతం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నాయని శ్రీనివాస్, సాయి కృపాలి, షరోత్, సీజీఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, ఈవో సురేష్ యాదవ్, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, వార్డు సభ్యులు మంగ, పావని, భాస్కర్ గౌడ్, శిల్పా రాము, నాయకులు గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్, రమణ, యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ.. ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాల సందడి

- అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల

ఫలాలు అందించడమే లక్ష్యం

రాయికోడ్ నవంబర్ 11(ప్రజా జ్యోతి):





మండల పరిధిలోని సింగీతం, నాగన్‌పల్లి, రాయిపల్లి ఆయా గ్రామాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం, చెర్ల రాయిపల్లి, ఎనికేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేయగా,ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు.ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఎమ్మార్వో ఆశాజ్యోతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేదార్నాథ్ పాటిల్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు కులకర్ణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, బస్వరాజ్ పటేల్, సంగమేష్ పటేల్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.